క్లుప్తంగా

కానిస్టేబుల్‌కు సన్మానం



జక్రాన్‌పల్లి: కానిస్టేబుల్‌గా ఎంపికైన మండలంలోని కేశ్‌పల్లికి చెందిన రాజశేఖర్‌ను స్వేరో ప్రతినిధులు శనివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్వేరో ప్రతినిధులు డాక్టర్ సాయి, గంగారాం, సాయిలు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

‘రూరల్’లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం

- నుడా చైర్మన్ ఈగ సంజీవరెడ్డి

మోపాల్(నిజామాబాద్‌రూరల్): నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని నుడా చైర్మన్ ఈగ సంజీవరెడ్డి ధీమా వ్యక్తంచేశారు. శనివారం సాయంత్రం నగరశివారులోని 5వ డివిజన్‌లో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో కార్యకర్తలు కలిసిమెలిసి పని చేయాలని, విభేదాలు ఉంటే పక్కనపెట్టాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ వివరించాలని, మరోసారి ఎమ్మెల్యేగా బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించుకోవాలని పేర్కొన్నారు. ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని, ఐక్యంగా ఉండి బీఆర్ఎస్ గెలుపు కోసం పని చేయాలన్నారు. డివిజన్‌లో గత ఎన్నికల మాదిరిగానే బీఆర్ఎస్‌కు ఆధిక్యం ఇవ్వాలని కోరారు. మాజీ సర్పంచులు శ్రీనివాస్‌రెడ్డి, ఎర్రన్న, మాజీ జెడ్పీటీసీ మోహన్‌నాయక్, శ్రీనివాస్‌రావు, నర్సారెడ్డి, హ న్మాండ్లు, గంగదాసు, శేఖర్ పాల్గొన్నారు.

పరిశుభ్రతతో వ్యాధులు దూరం



నిజామాబాద్‌నాగారం: పరిశుభ్రతతో వ్యాధులు దూరమవుతాయని జిల్లా ఆరోగ్య విద్య బోధకులు, ఆరోగ్య చైతన్య వేదిక రాష్ట్ర కన్వీనర్ గన్పూర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. వైద్యారోగ్యశాఖ, ఆరోగ్య చైతన్య వేదిక సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉమ్మడి నిజామాబాద్ పరిధిలో వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అంతర్జాతీయ చేతుల పరిశుభ్రత దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు చేతుల పరిశుభ్రత ప్రాధాన్యతను వివరించారు. ఎన్‌సీసీ కల్నల్ ఆర్ఎస్ రాథోడ్, ఎన్‌సీసీ ఆఫీసర్లు శ్రీనివాస్, వీరేందర్‌గౌడ్, వివిధ పాఠశాలల, కళాశాలల ఎన్‌సీసీ అధికారులు, ఆరోగ్య పర్యవేక్షకులు నారాయణ, ఆశా కార్యకర్త సుశీల తదితరులు పాల్గొన్నారు.

సత్తాచాటిన కేజీబీవీ విద్యార్థినులు



బాల్కొండ: మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడాల్లో సత్తా చాటారు. అండర్–14 బాలికల 60 మీటర్స్, 600 మీటర్స్ అథ్లెటిక్స్‌లో మైథిలి, 300 మీటర్ల పోటీలో వర్షిణి, షార్ట్‌పుట్‌లో నిశిక ప్రథమ స్థానంలో నిలిచినట్లు కేజీబీవీ సిబ్బంది తెలిపారు. క్రీడాకారిణులను ప్రత్యేకాధికారిణి భవాని, పీఈటీ స్రవంతి అభినందించారు.

డయాబెటిక్ క్యాంప్



బోధన్‌టౌన్(బోధన్): లయన్స్‌క్లబ్ ఆఫ్ రాయల్ బోధన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆటోనగర్ కాలనీలో శనివారం డయాబెటిక్ క్యాంప్ నిర్వహించారు. స్థానికులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం అల్పాహారం అందించారు. కార్యక్రమంలో జోన్ చైర్మన్ రమేశ్‌పవార్, హ్యూమన్ రైట్స్ కమిటీ జిల్లా చైర్మన్ దమ్మల్ల జ్యోతీరాజ్, క్లబ్ అధ్యక్షుడు గంగాధర్ పాటిల్, కార్యదర్శి లక్ష్మణ్, కోశాధికారి జ్ఞానేశ్వర్, పీఆర్వో రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

గోదావరి తీరంలో భక్తుల సందడి

రెంజల్(బోధన్): కందకుర్తి గోదావరి త్రివేణి సంగమ క్షేత్రం శనివారం భక్తులతో సందడిగా మారింది. మహాలయ అమావాస్యం కావడంతో భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించారు.

విద్యాలయాల్లో బతుకమ్మ సంబురం



నలంద హైస్కూల్‌లో బతుకమ్మ ఆడుతున్న టీచర్లు, విద్యార్థినులు



జ్ఞానోదయ హైస్కూల్‌లో..

నిజామాబాద్‌అర్బన్:బతుకమ్మ సంబురాలతో స్కూళ్ల కళకళలాడుతున్నాయి. విద్యార్థినులు తీరొక్కపూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడుతున్నారు. నిజామాబాద్ నగరంలోని నలంద హైస్కూల్‌లో శనివారం నిర్వహించిన బతుకమ్మ సంబురాలు అంటరాన్నంటాయి. బతుకమ్మలను పేర్చి పూజించి నైవేద్యాలు సమర్పించారు. పాఠశాల అధ్యక్షుడు మురళీకృష్ణ పండుగ ప్రాధాన్యతను తెలిపారు. కార్యక్రమంలో ప్రకాశం, శ్రీనివాస్, పద్మావతి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

జ్ఞానోదయలో..

మోపాల్: మండలంలోని మంచిప్పలో ఉన్న జ్ఞానోదయ హైస్కూల్‌లో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ దేవ శంకర్, లక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలే



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్

నిజామాబాద్‌అర్బన్: నిరుద్యోగుల ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలేనని, హైదరాబాద్‌లో ఆత్మహత్య చేసుకున్న ప్రవళిక కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. నగరంలోని యూనియన్ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ అసమర్థత, టీఎస్‌పీఎస్‌సీ నిర్లక్ష్యం కారణంగా పోటీ పరీక్షలు వాయిదా పడుతున్నాయన్నారు. లక్షలు వెచ్చించి లక్షలాదిమంది కోచింగ్ తీసుకుంటున్నారని, ఉద్యోగాలను భర్తీ చేయకపోవడంతో అనేకమంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేసీఆర్ ప్రభుత్వానికి ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. సమావేశంలో నిరుద్యోగులు రమేశ్, రాకేశ్, చందు, వంశీ, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నో కుటుంబాలకు కడుపుకోత

జక్రాన్‌పల్లి: ప్రవళికది ఆత్మహత్య కాదని అది ప్రభుత్వ హత్యేనని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయకార్యదర్శి దాసు అన్నారు. ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పక్కనపెట్టి ఎన్నో కుటుంబాల కడుపుకోతకు కారణమవుతున్నదని విమర్శించారు. పోటీపరీక్షలను వాయిదా వేయడంతో యువత మానసిక క్షోభను అనుభవిస్తున్నారన్నారు.

దివ్యాంగులను గౌరవించాలి



కృత్రిమ చేయిని అమర్చుతున్న సంస్థ సభ్యులు

నిజామాబాద్‌రూరల్: దివ్యాంగులను గౌరవించం ప్రతిఒక్కరూ నేర్చుకోవాలని భారత్‌వికాస్ పరిషత్ జిల్లా అధ్యక్షుడు వాసుదేవరావు పేర్కొన్నారు. నగరంలోని మారుతినగర్‌లో దివ్యాంగులకు కృత్రిమ అవయవాలను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వార్థమున్న వ్యక్తులు నిజమైన దివ్యాంగులన్నారు. ముందుగా భారత్ వికాస పరిషత్ జిల్లా కమిటీ అధ్యక్షుడిగా వాసుదేవరావు, ప్రధాన కార్యదర్శిగా ధర్మరాజు, కోశాధికారిగా రామాగౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం, కార్యవర్గ సభ్యులు భారత్ వికాస్ పరిషత్ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో భారత్ వికాస్ రాష్ట్ర అధ్యక్షుడు నరేంద్రకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ శివరామకృష్ణ, రీజినల్ సెక్రటరీ కెవిఎస్ రావు, కెండాల సాయిరెడ్డి, రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితకు ఆహ్వానం



నిజామాబాద్‌నాగారం: ఈ నెల 21న నిర్వహించనున్న భవానీ ర్యాలీకి హాజరుకావాలని కోరుతూ ఎమ్మెల్సీ కవితకు ఇందూరు భవాని ర్యాలీ సమితి వ్యవస్థాపకుడు పబ్బ సాయిప్రసాద్ శనివారం ఆహ్వానపత్రికను అందజేశారు. గత ఎనిమిది సంవత్సరాలుగా నిజామాబాద్ నగరంలోని భవానీమాలధారణ స్వాములను ఒక్కటి చేయడంలో భాగంలో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 21న సాయంత్రం 6 గంటలకు నగరంలోని పోచమ్మ మందిరం నుంచి ర్యాలీ ప్రారంభమవుతుందని తెలిపారు. మాలధారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సమష్టి కృషితో బీఆర్ఎస్ గెలుపు సాధ్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఒలింపిక్ సంఘం ఉపాధ్యక్షుడు బాజిరెడ్డి జగన్

నిజామాబాద్ రూరల్: సమష్టి కృషితో బీఆర్ఎస్ గెలుపు సాధ్యమని జిల్లా ఒలింపిక్ సంఘం ఉపాధ్యక్షుడు, ధర్పల్లి జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ అన్నారు. మండలంలోని గుండారంలో బీఆర్ఎస్ నాయకులతో జగన్ శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రూరల్ నియోజక వర్గంలో బాజిరెడ్డి గోవర్ధన్ వంటి నాయకుడిని గెలిపించుకుంటే అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలతోపాటు సామాజిక న్యాయం వంద శాతం అమలవుతాయన్నారు. బీఆర్ఎస్ పథకాలను ఇంటింటికీ వివరించాలని నాయకులకు సూచించారు. రూరల్‌నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి కోసం బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించుకోవాలన్నారు. సమావేశంలో సర్పంచ్ లక్ష్మణ్‌రావు, ఎంపీపీ అనూషప్రేమ్‌దాస్, స్థానిక జెడ్పీటీసీ సుమలతగోపాల్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

పార్టీ పూర్వవైభవానికి కృషి



భూపతిరెడ్డితో సిరికొండ కాంగ్రెస్ నాయకులు

సిరికొండ: మండలంలోని కొండాపూర్, తూంపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ భూపతిరెడ్డిని జిల్లా కేంద్రంలో శనివారం కలిశారు. ఈ సందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ పార్టీకి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఆయనను కలిసిన వారిలో డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బాలరాజ్‌నాయక్, కొండాపూర్ మాజీ సర్పంచ్ గౌస్‌మోహినొద్దీన్, సంతోష్‌నాయక్, హరీశ్‌గౌడ్, మోజీరాం, దేవ్యా, పెంటయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

పడకల్ మాలసంఘం సభ్యులు..

జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్‌కు చెందిన మాలసంఘం సభ్యులు శనివారం మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డిని జిల్లా కేంద్రంలో కలిశారు. కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటామని వారు పేర్కొన్నారు. భూపతిరెడ్డిని కలిసిన వారిలో పార్టీ మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి వసంత్‌రావు, గైండ్ల చిన్నారెడ్డి, గుద్దేటి మనోజ్, గంట ముత్తెన్న, గంట ముత్యం, గంట గంగాధర్, శ్రీనివాస్, యోసెఫ్, సుదర్శన్, రమేశ్, బాలయ్య, తదితరులు ఉన్నారు.

పరీక్షల వాయిదాతో అభ్యర్థుల్లో నిరాశ



ఖలీల్‌వాడి: ఉపాధ్యాయ నియామక పరీక్ష డీఎస్సీ, గ్రూప్–2 పరీక్షల వాయిదాతో అభ్యర్థులు నిరాశ చెందుతున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి పి సుధాకర్ పేర్కొన్నారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత పదేళ్లుగా పోటీపరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులు పరీక్షల వాయిదాకారణంగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టీఎస్‌పీఎస్‌సీని ప్రక్షాళన చేసి బోర్డు చైర్మన్, సభ్యులను నూతనంగా నియమించాలని కోరారు. సమావేశంలో సీపీఐ నాయకులు బి రఘురాం, అనిల్, కె గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

బహుజన లెఫ్ట్ పార్టీలో చేరిక



నాగరాణికి బీఎల్‌పీ కండువా కప్పుతున్న వెంకట్

ఖలీల్‌వాడి: వామపక్ష ఉద్యమంలో పని చేసిన జక్కా నాగరాణి శనివారం బహుజన లెఫ్ట్ పార్టీ(బీఎల్‌పీ)లో చేరారు. నగరంలోని బీఎల్‌టీయూ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో బీఎల్‌పీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బీఎల్‌ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్, బీఎల్‌పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కామారెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్.సిద్ధిరాములు ఆమెకు కండువా కప్పారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ తెలంగాణలో బహుజన రాజ్యాధికారం సాధించినప్పుడే 93 శాతం ఉన్న బహుజన ప్రజలకు నిజమై సామాజిక న్యాయం జరుగుతుందన్నారు.

రోడ్డుపై పార్కింగ్ కోసం స్ప్రింగ్‌కొలాన్



రోడ్డుపై స్ప్రింగ్‌కొలాన్‌ను ఏర్పాటుచేస్తున్న సెక్యూరిటీగార్డు


ఖలీల్‌వాడి: ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు పోలీసులు ఏర్పాటు చేసే స్ప్రింగ్ కొలాన్లను ప్రైవేట్ వ్యక్తులు ఏకంగా రోడ్డుపై ఏర్పాటు చేసి వాహనాలు పార్కింగ్ చేయిస్తున్నారు. నగరంలోని హైదరాబాద్ రోడ్డులో ఉన్న ఓ ప్రైవేట్ నర్సింగ్‌హోమ్ ఎదుట రోడ్డుపై కారు పార్కింగ్ చేసిన తరువాత వాహనాలు అటువైపు రాకుండా సెక్యూరిటీగార్డు స్ప్రింగ్‌కొలాన్‌ను ఏర్పాటు చేస్తుండగా ‘సాక్షి’ క్లిక్‌మనిపించింది.

దేవి నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబు



సిరికొండ: దేవి నవరాత్రి ఉత్సవాలకు మండలంలో మండపాలను ముస్తాబు చేశారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గమ్మలు ఆదివారం కొలువుదీరనున్నాయి. మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో మండపాలను నెలకొల్పుతున్నారు. మండల కేంద్రంలో పెద్ద హనుమాన్ మందిరం వద్ద ఏర్పాటు చేసిన మండపం ఆకట్టుకుంటోంది.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మ్యాడ్-2023-(తెలుగు)- 1.30, 7.30 : తంతిరాం చాప్టర్-2-10.25
స్క్రీన్-2	చిన్న(తెలుగు)-10.40 నగిలేటికథ(తెలుగు)-10.30 మధురపూడి గ్రామం(తెలుగు)-4.30 స్కంద(తెలుగు)-7.30 రాక్షసకావ్యం(తెలుగు)-10.30
స్క్రీన్-3	చిన్నా(తెలుగు)-1.30,4.30,7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	రాక్షసకావ్యం(తెలుగు)-1.05 మ్యాడ్(తెలుగు)-4.00 జవాన్(హిందీ)- 6.50 స్కంద(తెలుగు)-10.15
స్క్రీన్-2	పే పెట్రోల్(ఇంగ్లీష్)-1.20 స్కంద(తెలుగు)- 3.35 గాడ్(తెలుగు)-7.05 మ్యాడ్(తెలుగు)-10.00
స్క్రీన్-3	నీతునే నేను (తెలుగు)-12.00 మధురపూడి గ్రామం(తెలుగు)-2.45 పే పెట్రోల్(ఇంగ్లీష్)-5.05,7.20 నగిలేటి కథ(తెలుగు)-9.35
స్క్రీన్-4	తంతిరాం(తెలుగు)-2.20 చిన్నా(తెలుగు)-4.40 ది క్యార్పిస్ట్(ఇంగ్లీష్)-7.40 మిషిన్ రాణిగంజ్(హిందీ)-10.15
దేవి	మ్యాడ్ (తెలుగు)-11.15,2.15 రూల్స్ రంజన్(తెలుగు)-6.00,9.15
నటరాజ్	నీతోనే నేను (తెలుగు)
లలితామహల్	యూనివర్సిటీ(తెలుగు)
విజయ్	స్కంద (తెలుగు)

18న బోధన్‌లో బతుకమ్మ సంబురాలు

- హాజరుకానున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు అవంతిరావు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు అవంతిరావు

బోధన్‌టౌన్(బోధన్): భారత జాగృతి ఆధ్వర్యంలో బోధన్‌లో ఈ నెల 18న బతుకమ్మ సంబురాలను నిర్వహించనున్నామని, విజయవంతం చేయాలని ఆ సంస్థ జిల్లా అధ్యక్షుడు అవంతిరావు కోరారు. భారతజాగృతి, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పట్టణంలోని రైస్‌మిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అవంతిరావు మాట్లాడుతూ.. బతుకమ్మ విశిష్టతను ఖండాంతరాలకు చాటిన ఘనత భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితది అని అన్నారు. 18వ తేదీన బోధన్ పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో 10వేల మంది ఆడపడుచులతో బతుకమ్మ సంబురాలను నిర్వహిస్తామని, ఎమ్మెల్సీ కవిత హాజరవుతారని తెలిపారు. మహిళా బిల్లు ఆమోదం పొందిన తరువాత కవిత మొదటిసారి బోధన్‌కు వస్తున్నారని, ఆమెతోపాటు ఎమ్మెల్యే షకీల్‌కు శక్కర్‌నగర్ చౌరస్తాలో ఘనస్వాగతం పలుకుతామన్నారు. బతుకమ్మ సంబురాల్లో మహిళా ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు, ఆడపడుచులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రవీందర్‌యాదవ్ కోరారు. సమావేశంలో భారత జాగృతి నియోజకవర్గ కన్వీనర్ గట్టు హరికృష్ణ, రాష్ట్ర కార్యదర్శి భరద్వాజ్, నియోజక వర్గ ఇన్‌చార్జి న్యావనంది శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు ఇబ్రహీం, కౌన్సిలర్లు ధూప్‌సింగ్, నాయకులు సత్యం, తౌకల గంగారెడ్డి, అశ్ఫక్, గంగాధర్‌గౌడ్, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వరి కోతలు ప్రారంభం



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలో వరి కోతలు ప్రారంభమయ్యాయి. రైతులు కల్లాల వద్ద ధాన్యం ఆరబెడుతున్నారు. అన్ని గ్రామాల్లో కలిసి సుమారు 8వేల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగుచేశారు. మరో వారం రోజుల్లో కోతలు ఊపందుకోనున్నాయి. అదేసమయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల కోసం సొసైటీలు ఏర్పాట్లు చేస్తున్నాయి. ఇప్పటికే హమాలీలను రప్పించేందుకు చర్యలు చేపడుతున్నారు. గన్నీ బ్యాగులు, ధాన్యం రవాణా, ఇతరత్ర ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. కాగా కొనుగోలు కేంద్రాల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. మరోపక్క సన్నరకం క్వింటాల్ ధాన్యానికి రూ.2,200, దొడ్డురకానికి రూ.1,850 చెల్లించి దళారులు కొనుగోలు చేస్తున్నారు.

బెల్టుషాపులపై దాడి

బోధన్: బోధన్ మండలంలోని పెంటకుర్దు క్యాంపు, సాలూరా మండలంలోని కుమ్మన్‌పల్లిలోని బెల్ట్ షాపులపై శనివారం రాత్రి బోధన్ రూరల్ పోలీసులు దాడులు చేశారు. కుమ్మన్‌పల్లిలో రాజుఅనే వ్యక్తి నుంచి రూ.7,650 విలువైన, పెంటకుర్దు క్యాంపులో దత్తాద్రి అనే వ్యక్తి వద్ద నుంచి రూ.7030 విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదుచేశామని పోలీసులు తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,600	వెండి (కిలో)	74,500
22 క్యారెట్స్	55,888		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	30	60
బీరకాయ	30	50	దోసకాయ	20	40
దొండకాయ	25	50	ఆలుగడ్డ	17	30
బీర్నిసుకాయ	50	75	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	60	గోబిపువ్వు	30	60
వంకాయ	30	60	బీట్‌రూట్	30	60
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	80	100	చామగడ్డ	40	60
కొత్తిమీర	70	90	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	80	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

పార్టీశ్రేణులు ఎన్నికలకు సిద్ధం కావాలి



ఐక్యతను చాటుతున్న బీఎస్పీ నాయకులు

నిజామాబాద్‌నాగారం: పార్టీ శ్రేణులు ఎన్నికలకు సన్నద్ధం కావాలని, బడుగు బలహీనవర్గాలకు రాజ్యాధికారమే ఎజెండాగా ముందుకు సాగుతున్న పార్టీ బహుజన సమాజ్ పార్టీ అని నిజామాబాద్ రూరల్ ఇన్‌చార్జి కళ శ్రీనివాస్ పేర్కొన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కోట్లు దండుకున్న నాయకులు మళ్లీ ఓట్లు అడగడానికి ఇంటింటికీ వస్తున్నారన్నారు. తొమ్మిదేళ్లలో బీఆర్ఎస్ చేసిన అవినీతి, అక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ బీఎస్పీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నామన్నారు. 22న ధర్పల్లిలో నిర్వహించే సభకు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హాజరుకానున్నారని తెలిపారు. రూరల్‌లో ప్రాణహిత చేవెళ్ల రీ డిజైన్ పేరుతో ప్రజలను మోసం చేశారని, ధరణితో వేలాది ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయన్నారు. నాయకులు ఎడ్ల రాములు, సీనియర్ నాయకులు, నిజామాబాద్ రూరల్ మండల అధ్యక్షుడు ప్రభుదాస్, రూరల్ మైనారిటీ అధ్యక్షుడు హర్షత్, మైనార్టీ నాయకులు ఎజాస్ అహ్మద్, సలీం, శివరాజ్, ఇంజమామం, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

గోవా సీఎంను కలిసిన ‘చిత్రపురి’ సభ్యులు



గోవా సీఎం ప్రమోద్‌సావంత్‌తో సంస్థ సభ్యులు

నిజామాబాద్ సిటీ: చిత్రపురి సంస్థ సీఈఓ కార్తీక్ సుంకరి, సంస్థ సభ్యులు గోవా ముఖ్యమంత్రి ప్రమోద్‌సావంత్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గిన్నీస్ వరల్డ్ రికార్డు కోసం నిజామాబాద్‌లో డిసెంబర్ రెండోవారంలో మూడురోజులపాటు నిర్వహించనున్న ‘కొలబరేటింగ్ ఫర్ బిగ్ బెట్స్’ కార్యక్రమంలో పాల్గొనాలని సావంత్‌ను కోరారు. 103 దేశాల డెలిగేట్స్ ఒకే స్టేజీ మీదికి రానున్నారని వారు తెలిపారు. 103 దేశాలు, 8రాష్ట్రాల నుంచి 47భాషలకు చెందిన 300 ఇంటర్నేషనల్ డెలిగేట్స్, వంద దేశాలకు చెందిన సెలబ్రెటీలు, రాజకీయ, సినీరంగ ప్రముఖులతోపాటు ఐదు రాష్ట్రాల సీఎంలు హాజరవుతారని కార్తీక్ సుంకరి తెలిపారు.